మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 29-07-2025 | సంపుటి : 14 | సంచిక :53 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 29-07-2025 | Volume :14 | Issue:53 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


# మీరు మరో 20 ఏళ్లు అక్కడే కూర్చుంటారు

## పార్లమెంట్‌లో కోపంతో ఊగిపోయిన అమిత్ షా



కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో కోపంతో ఊగిపోయారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లోక్ సభలో ఆపరేషన్ సిందూర్ గురించి వివరణాత్మక సమాచారం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు ఆయన ప్రసంగానికి అడ్డుతగులుతున్న తరుణంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా లేచి నిలబడి ప్రతిపక్ష సభ్యులపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

అమిత్ షా మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు భారత విదేశాంగ మంత్రిని నమ్మకుండా వేరే దేశాన్ని నమ్ముతాయనే వాస్తవాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. వారి (కాంగ్రెస్) పార్టీలో విదేశీయుల ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకోగలను కానీ వారి పార్టీకి సంబంధించిన అన్ని విషయాలను ఇక్కడ సభలో రుద్దకూడదు. అందుకే మీరు మరో 20 ఏళ్లు ప్రతిపక్షంలోనే ఉంటారు. "వారు మాట్లాడుతున్నప్పుడు, మేం ఓపికగా వింటున్నాం. నిన్న ఎన్ని అబద్ధాలు చెప్పారో నేను మీకు చెబుతాను. అయినప్పటికీ, విషం అనుకుని మేం అబద్ధాలు తాగాము. ఇప్పుడు మనం నిజం వినలేకపోతున్నాం. ఇంత తీవ్రమైన అంశం చర్చిస్తున్నప్పుడు, విదేశాంగ మంత్రి మాట్లాడుతున్నప్పుడు, ప్రతిపక్షం అంతరాయం కలిగించడం సముచితమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆ తర్వాత విదేశాంగ మంత్రి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నాయకుడు తన మొత్తం విద్యలో చరిత్రను అధ్యయనం చేయలేదని అన్నారు. 1950 లో పీవోకే సృష్టించబడిందని నేను అతనికి చెప్పాలనుకుంటున్నాను. చైనా, పాకిస్తాన్ 1966 లో ఉమ్మడి సైనిక శిక్షణను ప్రారంభించాయి. రాజీవ్ గాంధీ 1980 లో చైనా, పాకిస్తాన్ లను సందర్శించినప్పుడు, చైనా, పాకిస్తాన్ మధ్య అణు ఒప్పందం దాని శిఖరాగ్రంలో ఉంది. చైనా-పాకిస్తాన్ సంబంధాల గురించి మమ్మల్ని హెచ్చరిస్తున్నారు, అయితే ఇది 60 సంవత్సరాలుగా కొనసాగుతోంది అని అన్నారు.

## బనకచర్లపై

## కేంద్రం కీలక ప్రకటన



న్యూఢిల్లీ, జులై 28: బనకచర్ల ప్రాజక్ట్ పనులు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్ట లేదని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ... లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ ప్రాజక్ట్ సాంకేతిక - ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ నేత, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర జల శక్తి మంత్రి రాజ్ భూషణ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తరలించి.. సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఆ క్రమంలో గోదావరిపై బనకచర్ల

2 లో

## ఆ నిధులు పక్కదారి పట్టించారు.

# కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్



హైదరాబాద్: గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో ఇవాళ(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# తెలంగాణలో భారీ అగ్నిప్రమాదం




రంగారెడ్డి జిల్లా: రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి బాబానగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిప్రమాదం జరగడంతో మంటలు దట్టంగా వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి అగ్నిమాపక అధికారులు చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. స్థానికులని సంఘటన స్థలం నుంచి దూరంగా పంపించి వేస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఏలాంటి ప్రాణనష్టం జరగలేదని.. కానీ ఆస్తి నష్టం జరిగిందని పోలీసులు తెలిపారు. ఎంతవరకు ఆస్తి నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉంది. ప్లాస్టిక్ కంపెనీ కావడంతో మంటలు త్వరగా వ్యాపించినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీలో ఉన్న ప్లాస్టిక్ దానా మంటల్లో కాలి బుడిదైంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణం అయింటుందా..? లేదంటే ఇంకా ఏదైనా కారణలు ఉన్నాయా..? అనే పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇటీవల వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎరువుల కొరత సృష్టిస్తున్న కాంగ్రెస్




గద్వాల, జూలై 28 'కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల కొరతను సృష్టిస్తోంది. మంత్రుల అండతో నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9 లక్షల టన్నుల యూరియా అడిగితే కేంద్రం 12 లక్షల టన్నులకుపైగా కేటాయించింది. అయినా రైతులు ఎందుకు ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. ఎరువుల కొరతపై వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఖమ్మంలోనే చర్చించేందుకు సిద్ధం' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సవాల్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పర్యటించిన ఆయన.. కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతులకు సాగు నీరు, పెట్టుబడి సహాయం, ఎరువులను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధాని మోదీ హయాంలో రైతులకు అవసరమైనన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా లేని ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు ఉందని ప్రభుత్వాన్ని నిలదీశారు. నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉయ్యాలవాడ గురుకుల పాఠశాల విద్యార్థినులను రాంచందర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీ డీకే అరుణ ఉన్నారు.

## యూరియా బాధ్యత

## ప్రభుత్వానిదే

కొత్తగూడెం, జూలై 28 ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం చారిత్రాత్మకమైందన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎంతోపాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల

2 లో



# మరో పార్టీలో బీఆర్ఎస్

# విలీనం అవాస్తవం



భూపాలపల్లి, జూలై 28 బీఆర్ఎస్‌ను ఏదో పార్టీలోకి విలీనం చేయబోతున్నామంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని.. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వాన్ని నడిపే దమ్ము లేదని.. అప్పుల పేరుతో నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్న రేవంత్‌రెడ్డి లాంటి ఇజ్జత్ లేని ముఖ్యమంత్రిని తాను ఇంతవరకు చూడలేదని వ్యాఖ్యానించారు. మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌లో కేవలం రెండు పిల్లర్లు కుంగినందుకు కాంగ్రెస్ ఇంత రాద్ధాంతం చేయడం అనుమానం కలిగిస్తోందని పేర్కొన్నారు. అసలు ఈ వ్యవహారం వెనుక కాంగ్రెస్ ఉందేమోనని సందేహం వస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఆదివారం భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, చిట్యాల, భూపాలపల్లిలలో కేటీఆర్ పర్యటించారు. కార్యకర్తలతో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంటల సాగుకు ముందే రైతుబంధు నిధులు ఇచ్చామని, కాంగ్రెస్ మాత్రం ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే రైతు భరోసా ఇస్తోందని కేటీఆర్ విమర్శించారు. రూ.15 వేలు రైతు భరోసా, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని

2 లో

# బనకచర్లపై కేంద్రం కీలక ప్రకటన

ప్రాజెక్ట్‌ను రూ. 81,900 కోట్లతో నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ క్రమంలో అఖిల పక్షం ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని పలువురు మంత్రులు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు భవిష్యత్తులో కలిగే సమస్యలను వివరించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సమర్పించిన దస్త్రాన్ని కేంద్రం జలశక్తి మంత్రిత్వ శాఖ పక్కన పెట్టింది. ఆ తర్వాత.. ఇటీవల న్యూఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలు ఈ సందర్భంగా వీరు చర్చించారు. అనంతరం ఈ అంశంపై నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలంటూ ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల భారీ నీటి పారుదల శాఖ మంత్రులతోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరో పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవాస్తవం

చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. ఎరువులకు ఆధార్‌తో రేషన్ పెట్టడం, మహిళా రైతులపై కేసులుపెట్టి జైలుకు పంపడం వంటి దౌర్భాగ్యం రాష్ట్రంలో కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. జల వనరులున్న ప్రతి గ్రామంలో చేప విత్తనాలు పంపిణీ చేసి నీలి విప్లవం తెచ్చిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని దుష్ప్రచారాలు చేస్తోందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్‌లో రెండు పిల్లర్లు కుంగినందుకు రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఫుడ్ పాయిజన్ జరిగి 111 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడం బాధ కలిగిందని కేటీఆర్ చెప్పారు. అందాల పోటీల్లో భామల భోజనానికి ప్లేటుకు రూ.లక్ష ఖర్చు చేశారని.. విద్యార్థులకు వంద, రూ.150 ఖర్చుపెట్టి మంచి భోజనం అందించలేరా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెసకు తలతిరిగిపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# యూరియా బాధ్యత ప్రభుత్వానిదే

నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్‌లు దురిశెట్టి అనుదీప్, జితేష్ పాటిల్ సమీక్షించారు. 2 జిల్లాలో వర్షాభావం, గోదావరికి వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చారిత్రాత్మక 'ఇందిరమ్మ ఇల్లు' పథకంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేసే బాధ్యత సర్కారుదేనని రైతులు ఆందోళన చెందొద్దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా తక్కువ ఉన్నదని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాలో పలు ప్రాంతాలు వర్షాలు, వరదల వల్ల.. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నదీ ప్రవాహంతో ముంపునకు గురవుతుందన్న తుమ్మల.. ఇటువంటప్పుడు అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అధికార యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15 నాటికి ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చిల్కానగర్ లో ఫలహారం బండి ఊరేగింపు కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో హాజరైన ఎంపీఆర్



**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్ ):** బోనాలను పురస్కరించుకొని చిల్కానగర్ లో ఉర్సు పెంటయ్య ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఫలహారం బండి ఊరేగింపు లో రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఫలహార బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా చిలుకానగర్ పుర పురవీధుల్లో కొనసాగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కొంపల్లి బాలరాజ్ ,ఆగం రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,నల్లవెలి మహేందర్ ముదిరాజ్,మంచాల రఘు ,అంజయ్య,అమర్ ,సత్యం ,కిరణ్,రాధా కృష ,తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ చిన్న చెరువులోని నీరు లీక్ అవ్వకుండా అవసరమైన చర్యలు






## – కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్ లోని చిన్న చెరువు కట్ట వద్ద గల గేట్ వాల్ ఐరన్ షీట్ తుప్పు పట్టి పోవడంతో చెరువులోని నీరు లీక్ అవుతున్న విషయాన్ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కు స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయగా వెంటనే కార్పొరేటర్ స్పందించారు.తక్షణమే డీఆర్ఎఫ్ టీం, హైడ్రా అధికారులకు, జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చి యుద్ధప్రాతిపదికన పని ప్రారంభమయ్యేలా చూశారు. చెరువులో నీటి అడుగు స్థిరంగా ఉన్నప్పటికీ, తుప్పు పట్టిన నట్ బోల్ట్ ఊడిపోవడంతో వాటిని తీసి మరమ్మతులు చేయడం, అలాగే మట్టి సంచులు వేయడం ద్వారా నీటి లీకేజీని అడ్డుకున్నారు.ప్రస్తుతం వరద పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో డిఆర్ఎఫ్, హైడ్రా టీమ్ లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డివిజన్ ఈ.ఈ. శ్రీశుక్లజ్ , ఏ.ఈ. శ్రీ సుధీర్ , డిఆర్ఎఫ్, హైడ్రా సిబ్బంది,రామంతపూర్ గంగపుత్ర సంఘం నాయకులు పూస సత్తయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ లో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ నూతన ఆలయానికి ముఖ ద్వారం ఏర్పాటు: కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ లో బీరప్ప గడ్డలో నీ బొమ్మల బస్తిలో శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో ముఖ ద్వారం ఏర్పాటు కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చుటకై అమ్మవారి ఆశీస్సులతో బొమ్మల బస్తీలోని శ్రీ శ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయాన్ని పునర్నిర్మాణం చేయుట మహాభాగ్యం కలిగినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తూ ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖద్వారాన్ని పవిత్రమైన ముహూర్తంలో పూజా కార్యక్రమాలతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.శ్రీశ్రీశ్రీ నల్లపోచమాలయాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తానని బస్తి వాసులకు ఎలక్షన్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని,అమ్మవారి ఆశీస్సులు బస్తీ వాసులందరూ పొందే విధంగా ఆలయ నిర్మాణం తొందరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు . ఆగస్టు మాసంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లతో నూతన ఆలయా విగ్రహ ప్రతిష్ట, ప్రారంభోత్సవం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పుర ప్రముఖులు నిదానకవి శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, బాలు, మార్క శీను గణేష్, బస్తీ వాసులు బొమ్మల జంగయ్య, సురేష్, అర్చకులు కన్నయ్య పంతులు, బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రామంతపూర్ పద్మశాలి సంఘం క్రమశిక్షణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

## – ముఖ్య అతిథులుగా హాజరైన పీ.వీ. రామనర్సయ్య, గుండ్ల రవికుమార్

**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ పద్మశాలి సంఘం, అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు ఎన్నుకోబడిన క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వనం యాదగిరి , వైస్ చైర్మన్ రాపోలు రామచంద్రం , సభ్యులు చింతల సత్యనారాయణ , (పౌండర్) తిరందాస్ శేషయ్య, చిక్క సత్యనారాయణ, దేవస్థాన కమిటీ చైర్మన్ జన్ను వెంకటయ్య (ఫౌండర్), వర్కల పెంటయ్య, వైస్ చైర్మన్ సకినాల కృష్ణ,( ఫౌండర్), రాపోలు రాములు, తిరందాసు వెంకటేశం, గుర్రం అంబయ్య, ఎన్నికైన సందర్భంగా సోమవారం రామంతపూర్ పద్మశాలి భవన్ లో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకార మహొత్సవం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సలహాదారు, పీవీ రామ నర్సయ్య , గుండ్ల రవి కుమార్ లు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ సంఘం అధ్యక్షులు కొండ కృష్ణమూర్తి మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కావాలని ఎంతో అభివృద్ధి చెందాలని రాష్ట్రంలోనే రామంతపూర్ సంఘం ప్రథమ స్థానంలో ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిసాల విజయ ప్రకాష్, కోశాధికారి కొంగర బాలచంద్రయ్య, ఉపాధ్యక్షులు వర్కాల స్వామి, ఏలే రమేష్, సంగిశెట్టి యాదగిరి, సహాయ కార్యదర్శి రాపోలు శేఖర్, సంయుక్త కార్యదర్శి గజ మురళి, సహాయ కోశాధికారి దునక మురళి, కార్యనిర్వాహక సభ్యులు సంఘం వేణు, మునగపాటి నరసింహ,



కార్యవర్గ సభ్యులు ఉలుగొండ నారాయణదాసు, పండాల నర్సింలు, గాడి పల్లి లక్ష్మీనారాయణ, గంజి సురేష్, మిరియాల సందీప్ కుమార్, గంజి గణేష్, ఈడెం బాలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ హేమా నగర్ కాలనీలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ శైలజ

## – కాలనీ సమస్యలను వివరించిన కాలనీవాసులు





**హైదరాబాద్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్ ):** బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఏ. శైలజ సోమవారం వారి సిబ్బందితో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం 10వ డివిజన్ ఇన్చార్జి బి.రాజేష్, వార్ట్ సీనియర్ కుమార్ సిబ్బందితో కలిసి న్యూ హేమా నగర్ లో పర్యటించారు. కాలనీ రోడ్డు నెంబర్ 1–ఏ, 3–లో గల సమస్యలను పరిశీలించారు. కమీషనర్ కు సమస్యలను తెలియజేయడంతో డాక్టర్. రాజు ఇల్లు ముందు డ్రైనేజ్ మ్యాన్వల్, వీధిలైట్లు, స్పీడ్ బ్రేకర్, త్రాగు నీటి సమస్యలను వివరించడం జరిగినది.బిల్డర్ టి.రమేష్ కూడ త్రాగు నీటిలో డ్రైనేజీ వాటర్ కలుషితం అవుతున్న ఫోటోలు చూపించినారు. రోడ్డు ప్యాచ్ వర్క్ కూడ చెప్పడం జరిగినది. పార్థసారథి లైన్లోవిద్యుత్ పోల్ మార్చడం వాటర్ సమస్యలు తెలియజేశారు. మాజీ అధ్యక్షులు అప్పారావు కాలనీలోని అన్ని సమస్యలు క్షుణంగ తెలియపరిచారు. ప్రస్తుత కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్ దగ్గర ఉండి మొక్కలు కమీషనర్ ద్వార పంపిణీ చేయించారు. కాలనీ సమస్యలు విన్న కమిషనర్ సానుకూలంగా స్పందించారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ" సదస్సును ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల లో ఫిజికల్ సైన్స్ విభాగం నిర్వహించిన జాతీయ సదస్సు “ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ” ను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సోమవారం ఘనంగా ప్రారంభించారు. కళాశాల డైరెక్టర్ బ్రదర్ జాన్ కలరక్కల్ గారు హృదయపూర్వక స్వాగత వ్యాఖ్యలతో సభను ప్రారంభించారు.ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు, విద్యార్థులకు ఈ సదస్సు ప్రాముఖ్యతను వివరించడంతో పాటు దాని ముఖ్యాంశాలను, లక్ష్యాలను విశదంగా వివరించారు.ఈ సందర్భంగా గవర్నర్ విశిష్ట జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబించే వీడియోను ప్రదర్శించారు. అనంతరం గవర్నర్ అంతర్జాతీయ సదస్సును అధికారికంగా ప్రారంభిస్తూ సదస్సు స్మరణికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి అవసరంపై దృష్టి సారించాలని అన్నారు. “తెలంగాణ రాష్ట్రం శాస్త్ర సాంకేతిక రంగాలలో వేగంగా ముందుకు సాగుతోందని హర్షాతిరేకంగా పేర్కొన్నారు. భవిష్యత్తును నిర్మించడంలో విజ్ఞానం, ఆవిష్కరణల ప్రాధాన్యతను హైలైట్ చేస్తూ, అకడమిషియన్లు, పరిశోధకులు కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని ఉద్బోధించారు. ఈ సందర్భంలో గవర్నర్ మహాత్మా గాంధీ “శాస్త్రం మానవత్వంతో కలిసినపుడే సమాజానికి అసలైన మేలును కలిగిస్తుంది” అనే సందేశాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా, డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం శాస్త్ర విజ్ఞానంపై ఉన్న ప్రగాఢ విశ్వాసాన్ని గుర్తుచేశారు. అబ్దుల్ కలాం ఎప్పటికీ శాస్త్రాన్ని మానవత్వానికి ఒక గొప్ప వరంగా భావించేవారు. ఆయన ప్రకారం శాస్త్రం అనేది మానవాళికి అభివృద్ధి సాధించడానికి ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర విజ్ఞానాన్ని మానవ హితానికి వినియోగించాలే గానీ దుర్వినియోగం చేయరాదని ఆయన హెచ్చరించారు. గవర్నర్ ప్రత్యేక హాజరును గుర్తిస్తూ, సంప్రదాయ గౌరవాలతో గవర్నర్ ని సత్కరించారు. అనంతరం లిటిల్ ఫ్లవర్ కళాశాల కరస్పాండెంట్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఆయోజకులతో ఒక జ్ఞాపిక గ్రూప్ ఫోటో తీసి ఈ సహకార భావనను స్మరించేందుకు శాశ్వత గుర్తుగా నిలిపారు. జాతీయ గీతాన్ని గౌరవంగా ఆలపిస్తూ ఈ చారిత్రక వేడుకకు ఘన ముగింపు పలికారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం హుండీ లెక్కింపు

## నాలుగు మాసాల ఆదాయం 5,03,806/-రూ. లు



**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం (ఎన్.జి.ఆర్.ఐ గేట్-2) లో సోమవారం హండి డబ్బులు లెక్కించారు. 4 నెలలకు గాను రూ. 5,03,806/- వెలువడినవి. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ప్రణీత్ కుమార్ , ఆలయ ఈ.వో. వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు దేవిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాఘవేంద్ర , అమరేశ్వరీ, అంజయ్య గుప్త, ఆలయ సిబ్బంది శ్రీకాంత్, అర్చకులు రవీంద్ర శర్మ, సంతోష్ శర్మ , భక్తులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ శ్రీ గణేష్ సాయిబాబా దత్తాత్రేయ స్వామి దేవస్థానంలో స్వర్గీయ వెంకటేశ్వరులు వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైథిల్ ప్రిన్సు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ గారు ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,రాజేష్,సందీప్,సంపత్,కార్తీక్,మైకేల్ పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు: కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

## ౦-సత్య నగర్,విజయపురి కాలనీ లలో చేపట్టనున్న పనులు





**ఉప్పల్, జూలై 28 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్ ,విజయపురి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.40 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి కి కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్,విజయపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు అయ్యాయి. సత్యానగర్ ,విజయపురి కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజిత పరమేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,నత్తల మహేందర్ రెడ్డి, రాజీ రెడ్డి,రాములు,నాగార్జున రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,గోవర్ధన్,మోహన్,ప్రవీణ్ కుమార్,మాధవ్ రెడ్డి,సుబ్బారావు,దివాకర్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రాజు,నర్సీ రెడ్డి,భిక్షం రెడ్డి,రాజేందర్,మహేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి పెసర్కాయల నర్సీ రెడ్డి ,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్,అశోక్ గుప్తా, కుశంగళ సతీష్,కాసజు సత్యనారాయణ,కరుణాకర్, కృష్ణ మోహన్, రజినీకాంత్, కృష్ణ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ ,శాంతి నగర్ కాలనీల మధ్యలో ఉన్న ఎస్‌టీపీ లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికి సూపర్ సక్కర్ యంత్రంతో చేపడుతున్న పునరుద్ధరణ పనులను సోమవారం ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, “కాలనీలో మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తున్నామని , ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో సమస్య తలెత్తిందని అన్నారు. వాటిని మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. అవసరమైన చోట మ్యాన్‌హోల్స్ మరమ్మతులు చేసి, ప్రతి మ్యాన్‌హోల్ లో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి సూపర్ సక్కర్ యంత్రాన్ని వినియోగిస్తున్నాం,” అని అన్నారు.అయితే సమస్య మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు ప్రతి కాలనీ లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా వెంటనే పార్శీకరిస్తానమని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్‌టీపీ విభాగం జీఎం వాస సత్యనారాయణ, డిజిఎం భార్గవి, మేనేజర్ శిరీష, నాయకులు సందీప్ రెడ్డి, సాదిక్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డిగ్రీ కళాశాలను సందర్శించిన చెక్ బృందం

## ౦-పలు సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులు

## కళాశాల ఎదుగుదల పట్ల సంతృప్తి






**ఉప్పల్ జూలై 28 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఓయూ చెక్ (నాణ్యతా ప్రమాణాల మెరుగుదల) బృందం పరిశీలించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం చెక్ ప్రాజెక్టులో భాగంగా కొలాబరేషన్ విత్ క్రిస్ప్ పైలెట్ ప్రాజెక్టు కింద మూడు రాష్ట్రాలను ఎంపిక చేశారు. ఓయూ పరిధిలోని 22 కళాశాలలను ఎంపిక చేయగా.. ఇందులో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒకటి. సీఆర్ఎస్‌పీ ప్రతినిధి ఆచార్య కొండపల్లి రమాదేవి, సలహాదారులు ఆచార్య ఎస్వీ సత్యనారాయణల బృందం కళాశాలను సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాలల విద్యా, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు న్యాక్ అక్రిడిటేషన్ మార్పులు తీసుకొచ్చిందన్నారు. న్యాక్ ప్రమాణాల మేరకు వనరులను ఏ విధంగా మలుచుకోవచ్చో వివరించారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణ తరగతులు, సర్టిఫికెట్ కోర్సుల నిర్వహణ, డిజిటల్ లైబ్రరీ వినియోగం, బోధనలో ఐసీటీ వనరుల వినియోగం, ఉత్తమ అభ్యాసాలు, జాతీయ సదస్సు నిర్వహణ, సామాజిక బాధ్యత కలిగిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను, స్వయం కోర్సుల నిర్వహణా విధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల పత్రాల సమగ్ర నివేదికతో న్యాక్ గుర్తింపు సులువుగా సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కళాశాలలో జరిగిన గత నాలుగు సంవత్సరాల కార్యక్రమాలను పిపిటితో ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో ఐక్యూఏసి సమన్వయ కర్త డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.వి.శ్రీనివాస్ రావ్ , జె.విశ్వనాథ్ కుమార్ , డా. సిహెచ్ సత్యనారాయణ , డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమునా రాణి, డా.ఆర్ చంద్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడలో మిస్సింగ్.. దుర్గం చెరువులో తేలిన డెడ్‌బాడీ! ఏం జరిగిందో..

హైదరాబాద్, జులై 28: హైదరాబాద్ కుషాయిగూడలో అదృశ్యమైన వ్యక్తి అనూహ్యంగా దుర్గం చెరువులో శవమై తేలడం కలకలం రేపింది. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువులో ఆదివారం (జులై 27) ఉదయం మృతుదేహం లభ్యమైంది. దుర్గం చెరువులో మృతుదేహం తేలడంతో మాదాపూర్ పోలీసులకు.. లేక్ పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో చెరువు దగ్గరికి వెళ్లిన పోలీసులు డెడ్ బాడీని బయటకు తీశారు. మృతుడిని కుషాయిగూడ సైనిక్ పూరికి చేందిన దుర్గా ప్రసాద్ (36)గా పోలీసులు గుర్తించారు. జులై 25న ఇంటి నుంచి వెళ్లిన దుర్గా ప్రసాద్.. రెండు రోజులు గడుస్తున్నా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు జులై 26వ తేదీన కుషాయిగూడలో మిస్సింగ్ కేసు నమోదైంది. సైనిక్ పూరిలో %=ఙ ్రాతీశీ% ఈవేంట్స్ నిర్వహిస్తున్న దుర్గ ప్రసాద్.. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీనిపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకి తరలించారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. మరోవైపు కనిపించకుండా పోయిన దుర్గా ప్రసాద్ చెరువులో శవమై తేలడంతో మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ను ముట్టడించిన కాజీపేట వెంకటలక్ష్మి. కూరగాయల. మార్కెట్ వ్యాపారస్థులు



**కాజీపేట్ జూలై 28 నమస్తే హైదరాబాద్** హన్మకొండ జిల్లా కాజీపేట బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులచే కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ ను ముట్టడించారు.

ఈ సందర్భంగా నార్లగిరి రామలింగం మాట్లాడుతూ..రహదారులపై కూరగాయల అమ్ముతున్న దుకాణాలను తొలగిస్తానని కమిషనర్ 15 రోజుల క్రితం మాట ఇచ్చారు. ఐనప్పటికీ అటు ప్రభుత్వ అధికారులు మరియు కమిషనర్ గారి మాట మాటలాగనే ఉ ండడం వలన ఈరోజు వ్యాపారస్తులు ఆగ్రహించి ముట్టడించడం జరిగింది అని చెప్పరు.. ఇలా రోడ్ ల కి ఇరువైపుల అమ్మడం ద్వారా ..ఉదయం వేళల్లో ట్రాఫిక్ జామ్ తో పాటు ప్రజలకి , స్కూల్ కి వెళ్ళే పిల్లల వాహనాలకు కూడా చాలా ఇబ్బందిగా ఉ ంటుంది అని అన్నారు .

రోడ్ పక్కన దుకాణదారులు ప్రమాదాల బారిన పడ్డ రోజులు ఉన్నాయ్ అని గుర్తుచేశారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ అధ్యక్షులు బిక్షపతి, ఏసు, విజయ్ ,చిన్న, సాంబన్న, నాగరాజు, అనిల్, చాంద్బాషా, నర్సింగ్ గౌడ్, భగవాన్ ఉపాధ్యాయ ,కొమరమ్మ, కళా లక్ష్మి, భూలక్ష్మి, రాజేశ్వరి, వెంకటమ్మ ,జయమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఎల్కుర్తి గ్రామంలో స్కూల్ వరండాలోనే మందు బాబుల హల్చల్




**ధర్మసాగర్ జూలై 28 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం లోని ఎల్కుర్తి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక కోన్నంత పాఠశాల వరండాలోనే బీరు సీసాలు సిగరెట్లు తాగుతూ మందుబాబులు హల్చల్ చేస్తున్నారు భావితరాలకు ఆదర్శవంతంగా ఉండవలసిన విద్యార్థుల భవిష్యత్తుపై ఈ మందుబాబుల ప్రభావం పడే అవకాశం ఉంటుందని బడి అంటే గుడి అని అంటారు కానీ వీరు బాధ్యతారహితంగా చదువుకునే విద్యాలయంలోనే ఇటువంటి పనులు చేస్తున్నారని ఎల్కుర్తి గ్రామ ప్రజలు ఖండిస్తూ పోలీసులు వీళ్లను కనిపెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని యువతీ యువకులు నాయకులు కోరుతున్నారు మన వల్ల భావితరాలు బాగుపడాలి కానీ ఇలాంటి అసభ్యకరమైన అలవాట్లు వల్ల చెడిపోకూడదని గ్రామ ప్రజలు వాపోతున్నారు ప్రిన్సిపాల్ మాధవి అటెండర్ కళ్యాణ్ మాజీ సర్పంచ్ మాదాసి యాదగిరి గాజుల సదానందం జోగు శేఖర్ మాజీ ఉప సర్పంచ్ రాజేష్ జోగురాజు మీడియాకు తెలియజేశారు పాఠశాల ఆవరణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు

# ఘనంగా సోమలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము



**ధర్మసాగర్ జూలై 26 (నమస్తే హైదరాబాద్)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో నెలకొల్పబడిన శ్రీ సరస్వతీ మాత సోమలింగేశ్వర స్వామి దేవస్థానం లో మొదటి శ్రావణ సోమవారం సందర్భంగా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవము పూజా కార్యక్రమాలతో అంగరంగ వైభవముగా జరిగింది వ్యవస్థాపకులు రామగిరి సోమలింగ ఆచార్య సోమలక్ష్మి సోమవారం మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా కోరుకుంటున్నాము కళ్యాణ మహోత్సవమును తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ స్వామి యొక్క ఆశీస్సులు పొందుతారని అన్నారు కళ్యాణం లో భక్తులు పంచ కండువా సాంప్రదాయ దుస్తువులలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు

## ఆగస్టు 1న జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహాక సభను జయప్రదం చేయండి

**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు ఒకటో తారీకు హుజూర్నగర్ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎలమర్తి రాము పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000/-రూ.లు వికలాంగులకు 6000/- రూ.లు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000/- రూ. లు పెన్షన్ పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహా గర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1 న హుజూర్ నగర్ లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ల మహాసభ జరుగుతుందని తెలిపారు.

# మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : ఇందిరమ్మ మహిళా శక్తి" పథకం క్రింద, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ మహిళలకు ఎమ్మెల్యే గాంధీ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సోమవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 9 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని ,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతి అని ,గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నజియా



బేగం నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, శివ ముదిరాజు, నరేష్ మరియు కార్యకర్తలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : పర్యావరణ నాశనం వల్ల అడవులు 33% నుంచి 21%కి తగ్గాయని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్య జి. కిషోర్ కుమార్ అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సోమవారం కొండాపూర్ శారదా హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య %+%. కిషోర్ కుమార్ , హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ పర్యావరణ నాశనం వల్ల అడవులు 33% నుంచి 21%కి తగ్గాయన్నారు.గాలి కాలుష్యంతో ప్రతి సంవత్సరం 70 లక్షల మరణాలు, కలుషిత నీటి వలన 2 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని %ఔనూ%, నీతి ఆయోగ్ గణాంకాలను ఉదహరించారు.తేనెటీగలు, ఊర పిచ్చుకలు వంటి జీవులు అంతరించిపోతున్నాయని హెచ్చరించారు.%=== (=వఽబఎవ, =వబంవ, =వ-ఎఎశ్రీవ%) విధానాలు ఆచరించాలని పిలుపునిచ్చారు.ఇటువంటి చర్యల ద్వారా భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులను అందించగలుగుతామని అన్నారు. అనంతరం విద్యార్థులంతా ప్రకృతి పరిరక్షణ పట్ల తాము కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ చేసిన పాలడుగు ప్రవీణ్

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హరిజన కాలనీలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు టై, బెల్టులు, దాత పాలడుగు ప్రవీణ్ సహాయ సహకారాలతో పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి. ముఖ్యఅతిథిగా గౌరవ మండల విద్యాధికారి శ్రీమతి జి.కళావతి విచ్చేసి ప్రభుత్వ పాఠశాల లను స్థానికంగా ఉండే మనమే కాపాడుకోవాలని ఈ రకంగా స్థానికులు సహాయ సహకారాన్ని ఉంటే మనబడి ప్రైవేట్ స్కూళ్ల కంటే ఎక్కువ మెరుగుపరచుకొని విద్యాబోధన మెరుగుతో పిల్లల భవితకు తోడ్పడుతామని అన్నారు. టై, బెల్ట్ దాత అయిన పాలడుగు ప్రవీణ్ కుమార్ అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజయ్య బాస్కుల గారు విద్యార్థుల తల్లిదండ్రులను గౌరవంగా శాలువా తో ఘనంగా సన్మానించారు.

దాతలు పాలడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. మా గ్రామ పాఠశాలలో మా పిల్లలను చదివించి వారి భవితకు తోడ్పడేలా మా పాఠశాలను మేమే మెరుగుపరచుకుంటామని, పాఠశాల కు ప్రొజెక్టర్ ను త్వరలో అందజేస్తానని, తెలియజేశారు. ఈ సమావేశంలో



ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, అంగన్వాడీ టీచర్ శ్రీలత, ప్రవీణ్ నవనీత ,శ్రీల

# బిఆర్ఎస్, బిజెపి నాయకులు రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి)**: బి.జె.పి, బి.ఆర్.ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలోని తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కు%శ%గుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణం అంటూ కేటీఆర్ చేసిన విమర్శలను రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నువ్వు ఎంత నడుపుతూ కూడా మేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడడం నీ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రమేష్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు రమేష్ వద్ద ఓ సామాజిక వర్గం పై బూతులు మాట్లాడుతూ విమర్శించడాన్ని ఆయన సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నన్నాళ్లు వాడుకొని ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్ని ఆయన తప్పు పట్టారు

బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు, అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకులు బీసీ రిజర్వేషన్ల పై కూడా విమర్శలకు దిగటం వారి అజ్ఞానానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లిమ్స్ కు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్ని తిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాటలను బండిరమేష్ ఖండించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని రమేష్ పేర్కొన్నారు.

# రోస్టర్ పాయింట్ల కేటాయింపులు మాలల కు తీవ్ర అన్యాయం

## మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాళ్ళ మధుబాబు



**నమస్తే హైదరాబాద్ :** దళితుల కు ఇచ్చిన హామీ మేరకు 18 శాతనికిరిజర్వేషన్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించాలి మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాళ్ళ మధుబాబుఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపుల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అనంతరం చేసిన రోస్టర్ విధానం సరిగా లేదని వెంటనే సవరించాలని కోరుతూ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలోసోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా 2011 జనాభా లెక్కలను తీసుకొని ఎంఫరికల్ డేటా లేకుండానే జస్టిస్ శమీ మక్తల్ ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా ఎస్సీల ను కులాల వారిగా వర్గీకరించి మాలలతో పాటు మరో 25 కులాలను గ్రూప్ 3 లో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్ లను కల్పించడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదు శాతం కూడా విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ లు అందకుండా రోస్టర్ విధానాన్ని రూపొందించారని పేర్కొన్నారు. గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన కులాలకు 15 కు ఒక పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వటం జరిగింది. వీరికి కేటాయించిన రోస్టర్ పాయింట్ 7, గ్రూప్ 2లో మాదిగ, మాదిగ ఉప కులాలు 18 ను ఉంచి వారికి 9 శాతం రిజర్వేషన్ కేటాయించగా వీరికి రోస్టర్ పాయింట్లు 2, 16, 27, 47, 52, 66, 72, 87, 97, గా ఉన్నాయి. గ్రూప్ 3 లో మాల, మాల ఉపగులాలు 26 ను ఉంచి రిజర్వేషన్ కేటాయించగా ఈ రోస్టర్ పాయింట్లు 22, 41, 62, 77, 91 గా ఉన్నాయి. ఈ అసంబద్ధ రోస్టర్ విధానం ద్వారా మాల, మిగతా 25 కులాలు ఉన్న గ్రూపు 3 వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. అందుకు నిదర్శనం శాతవాహన యూనివర్సిటీ ఇచ్చిన నోటిఫికేషన్ల లో ఎస్సీలకు మొత్తం మాల మహానాడు నాయకులు తిరగమల్ల రమేష్, బూరుగు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎదులాబాదులో శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న మాజీ మంత్రి మల్ల రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేష్, ఇంచార్జి ఏ సి పి కరుణ సాగర్ రెడ్డి, ఘట్ కేసర్ ఎస్ హెచ్ ఓ పరుశురాం





**ఘట్ కేసర్ జూలై 28 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలోనీ ఏదులాబాద్ గ్రామంలో శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజి మంత్రి మల్లారెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్,ఇంచార్జ్ ఎసిపి కరుణాసాగర్ రెడ్డి, ఎస్హెచ్ఓ పరశురాం, డిఐ శ్రీనివాస్, సెక్టర్ ఎస్సై శేఖర్, ఘట్కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, బోడుప్పల్ మాజీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి పాల్గొన్నారు. మంగళవారం జరిగే స్వామి వారి రథోత్సవానికి సుమారుగా 80 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నామని ఘట్కేసర్ సీఐ పందిరి పరుశురాం తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, ఘట్కేసర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నాగులపల్లి రమేష్, ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డ, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, కొర్రెముల మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, సహకార సంఘం డైరెక్టర్ ధర్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సామల సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, భక్తులు, గ్రామస్తులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పెన్షన్ పడిగాపులు తప్పవా...?

### పెన్షన్ డబ్బుల్ని బ్యాంక్ ఖాతాలో జమ చేయాలి
### బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** వృద్ధాప్య పింఛన్లు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని గత ఐదు సంవత్సరాల క్రితం ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపిన ఇప్పటివరకు ఎలాంటి కార్యరూపం దాల్చలేదని నేటికీ వృద్ధులు పోస్ట్ ఆఫీస్ కేంద్రాలకు రాలేక పెన్షన్లు తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, సహాయకులు లేక రాలేని పరిస్థితుల్లో పెన్షన్లు రెండు మూడు నెలలు గడిచిన కూడా పెన్షన్లు సకాలంలో పొందలేక వారి మందులకు కావలసిన డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు పేర్కొన్నారు. గతంలోనే వృద్ధాప్య పెన్షన్లు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని కావలసిన ఆధారాలు బ్యాంక్ అకౌంట్ ఆధార్ సంబంధిత వివరాలు సేకరించుకొని జిల్లా కలెక్టర్ కు పంపించామని మున్సిపల్ సంబంధిత అధికారులు తెలిపారన్నారు.పెన్షన్లు తీసుకోవడానికి వచ్చిన వృద్ధులకు పోస్ట్ ఆఫీస్ వద్ద కూర్చోవడానికి కుర్చీలు, నిలబడడానికి నీడ లేక, చెట్ల కింద కూర్చొని ఎండకు ఎండి వర్షానికి నానే పరిస్థితులు ఉన్నాయి. పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షన్ దారులకు సరైన సౌకర్యాలు కల్పించి, వారికి వీలైనంత త్వరలో వారి వారి పెన్షన్ డబ్బులను బ్యాంకు ఖాతాలో జమ చేయాలని పాలకుర్తి శేషగిరిరావు కోరారు. స్థానిక సంబంధిత మున్సిపల్ అధికారులు వీటిపై జిల్లా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరించాలని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని పిలుపునిచ్చిన ఝాన్సీ రెడ్డి :





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం పరిధిలోని చిన్నమదూరు రాంబోజిగూడెం గ్రామంలోని సోమవారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గల్లంతవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడారని. స్థానిక సంస్థల ఎన్నికల్లోను అదే ఫలితం బిఆర్ఎస్ కు పునరావృతం అవుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రజాపాలన లో నే అన్ని పనులు అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా. స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే ఎంపీటీసీను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఝాన్సీ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ (ఈస్ట్) కాలనీ నూతన కమిటీని సన్మానించిన సుభాష్ నాయక్

### కాలనీ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచన



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీ నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి లక్ష్యంగా అందరిని కలుపుకొని ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ కాలనీ ఈస్ట్ నూతన అధ్యక్షుడు కృష్ణ కాంత్,ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్, కోశాధికారి యాకోబ్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీలు కోటేశ్వరరావు,మధు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో భారత హైకమీషనర్‌తో చంద్రబాబు భేటీ

సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భారత హైకమీషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులపై చర్చించారు. పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో...సింగపూర్ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భారత హైకమీషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయ్యారు. ఏపీలో పెట్టుబడులపై చర్చించారు. పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ రంగాల్లో సింగపూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు.

ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు. భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యాయన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపోహల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం చంద్రబాబు వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.




ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు.

ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థుల్ని, టెక్ నిపుణుల్ని ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు. సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు

# మానేరుపై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు

పెద్దపల్లి-భూపాలపల్లి జిల్లాల సరిహద్దుగా ఉన్న మానేరు నది పై రెండు బ్రిడ్జిల నిర్మాణానికి కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం రెండు బ్రిడ్జిలు అందుబాటులో ఉండగా మరో రెండు నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మానేరు నదిపై రెండు వంతెనలను నిర్మించడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదించారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, భూపాలపల్లికి రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది.భూపాలపల్లి జిల్లాతోపాటు కాళేశ్వరం మీదుగా మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు మరింత దగ్గర రవాణా సౌకర్యం కల్పించడానికి పార్టు-1లో మంథని మండలంలోని స్వర్ణపల్లి శివారులోని మానేరు నదిపై 1.08 కిలోమీటర్ల పొడవున ప్రతిపాదించారు. అలాగే పార్టు-2లో వెంకటాపూర్ శివారులో 950 మీటర్లు పొడవున, పార్టు-3లో ఆరెంద శివారులోని ఎస్సీ కాలనీ నుంచి 1.16 కిలోమీటర్ల పొడవున బ్రిడ్జి నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆరెంద వద్ద తొలుత బ్రిడ్జి నిర్మాణానికి రూ.130 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. మరింత అనువైన రవాణా కోసం స్వర్ణపల్లి, వెంకటాపూర్ శివారులోని మానేరు నదిపై బ్రిడ్జిల నిర్మాణాలను పరిశీలిస్తున్నారు. అడవిసోమన్‌పల్లి వద్ద ప్రస్తుతం ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంటుండంతో ముందస్తుగా ప్రస్తుతం ఉన్న ఎడమ వైపు మరో వంతెన నిర్మాణం కోసం ఇంజనీరింగ్ అధికారులు రూ. 118 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణం కోసం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షలు నిర్వహించారు. మూడు ప్రతిపాదనల్లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే అనువుగా ఉన్న స్థలంలో నిర్మాణానికి ఫైనల్ కానుంది. ప్రస్తుత రవాణా సౌకర్యం మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి వద్ద 1971లో మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న పీవీ నర్సింహారావు సీఎంగా పని చేసిన సమయంలో వంతెన నిర్మించారు. నాటి నుంచి ఉమ్మడి వరంగల్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు వెళ్ళటానికి ఈ వంతెన ఉపయోగపడింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు సింగరేణి పారిశ్రామిక ప్రాంతంగా ఎదిగిన భూపాలపల్లితో రవాణా వ్యవస్థను పెంచడానికి మల్హర్-ముత్తారం మండలాల సరిహద్దుగా ఉన్న ఖమ్మంపల్లి వద్ద మానేరు నది పై బ్రిడ్జి నిర్మించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, హుజురాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, పరకాల, హన్మకొండ, వరంగల్ ప్రాంతాలకు వెళ్ళడానికి అనువుగా ముత్తారం మండలంలోని ఓడేడ్ వద్ద మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించనప్పటికి పలు మార్లు వరద తాకిడి గురై పిల్లర్లు కొట్టుకుపోయాయి. దీంతో ఇప్పటి వరకు ఆ బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగానే మిగిలిపోయింది.



## వర్షం చినుకులు మధ్య సరదాగా బజ్జీలు కాల్చి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి







**నమస్తే హైదరాబాద్ :** టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను సందర్శించారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ క్యాంటీన్‌ను పరిశీలించిన వారు మహిళలకు ఆర్థికంగా స్వావలంబన కలిగించే విధంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. క్యాంటీన్ లోని కార్యకలాపాలను, మహిళల కృషిని ప్రశంసిస్తూ, వారి ఆత్మవిశ్వాసానికి అభినందనలు తెలిపారు..శనివారం మధ్యాహ్నం కార్యక్రమాలను ముగించుకొని, అటుగా వెళ్తున్న సమయంలో వర్షం చినుకులు కురుస్తున్న సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంతో హర్షంగా సమయాన్ని గడిపారు. అందరితో కలిసి వేడి వేడి బజ్జీలు తింటూ, స్టవ్ ముందు నిలబడి స్వయంగా బజ్జీలు వేయడం వారి ప్రాముఖ్యతను మరింత ఉజ్వలంగా చూపించింది..వారితో కలిసి ఉన్న కార్యకర్తలు, నాయకులు, మహిళలు %-% అందరూ ఈ అపూర్వ దృశ్యాన్ని ఆస్వాదించారు. ఈ దృశ్యం ద్వారా ఝాన్సి రాజేందర్ రెడ్డి సాధారణ ప్రజలతో మమేకమయ్యే తత్వం, సాదాసీదా జీవన శైలి, మానవీయతతో కూడిన నాయకత్వం స్పష్టంగా ప్రతిఫలించింది..ఈ సంఘటన అక్కడ ఉన్న ప్రజల మనసుల్లో ఓ మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోయింది. బజ్జీ వాసనలతో కలసిన వాన చినుకుల మధ్య గడిపిన ఆ క్షణాలు %-% నాయకత్వాన్ని ప్రజల జీవితాలతో ఎలా ముడిపెట్టాలో అనునయంగా చాటి చెప్పాయి.

## చిన్నంబాయి మండలంలోని సబ్ సెంటర్లను అంగన్వాడి సెంటర్స్ తనిఖీ చేసిన డాక్టర్ వంశీకృష్ణ



**నమస్తే హైదరాబాద్ :** చిన్నంబాయి మండల కేంద్రంలోని పెద్దదగడ సబ్ సెంటర్ నిర్మాణం లో ఉన్న ఏఎన్ఎం సెంటర్ ను డాక్టర్ వంశీకృష్ణ శనివారం రోజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ వంశీకృష్ణ మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుక త్వరీత గతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని వివరించారు, అదేవిధముగా "అమ్మపల్లి ,పెద్దమరూరు ,చిన్నంబావి,లక్ష్మీపల్లి గ్రామాలో యుఐపి(చిన్న పిల్లల వ్యాధి నిరోధక టీకాల)" కార్యక్రమాలను పర్యవేక్షణ చేస్తూ, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.ఇట్టి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు, తీసుకోవాలని డ్రైడ్ డే నిర్వహణ తీసుకోవాలని సూచించారు. ముఖ్యముగా ఎడతెరపిగా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఈ సమయంలో "కృష్ణ నది "పరివాహక ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ

### ఈతోడు పంచాయతీ బిల్లూరు వాండ్ల పల్లి నందు నిర్వహించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు



**నమస్తే హైదరాబాద్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం ఈ తోడు పంచాయతీలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మరియు సూపర్ సిక్స్ హామీలు ప్రజలకు చేరాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు స్పందిస్తూ ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్కటి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ రోజు జరిగిన బాబు శ్యూరిటీ, మోసం గ్యారెంటీ అనే కార్యక్రమంలో పాల్గొన్న పేద, మధ్యతరగతి , వ్యవసాయదారులు, వ్యవసాయ కూలీలు చంద్రబాబు హయాం లో ఎపుడూ జరిగినా మోసాన్ని, అబద్ధపు హామీలను, మోసపూరిత పాలన ను ఆయన ఎపుడూ ముఖ్యమంత్రి గా పాలన చేసినా వరుణ దేవుడు ఆగ్రహానికి రాష్ట్రం మొత్తం గురి అవుతుందని తమ భాదను వైఎస్ఆర్సీపీ నేతలతో కలిసి పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో తనకల్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి స్థానికులు ఈతోడు పంచాయతీ సర్పంచ్ నాగేంద్ర, రవీంద్రారెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, చంద్రమోహన్, షామీర్ భాష, సుభహాన్, లోకేశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,సాంబశివరెడ్డి, లక్ష్మిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, అంజి, రెడ్డప్ప రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నర్సిరెడ్డి, నరసింహారెడ్డి, రామప్ప, శ్రీనివాస్ నాయక్, వెంకటరమణ, సానే రమణ అలాగే తనకల్లు మండల వైఎస్ఆర్సిపి నాయకులు దేశాయి భక్తవత్సల రెడ్డి, దేశాయి సంజీవరెడ్డి, బాల్ రెడ్డి,హరినాథ్ రెడ్డి, నిజాం, ప్రకాష్, నరేంద్ర, మోహన్, సూర్య నారాయణ, రెడ్డి పీరా, తాహిర్, అబ్దుల్ రసూల్, బాబ్జాన్, శంకర్, బాలకృష్ణ, నరసింహులు మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తనకల్లు మండల వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..







**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల %ఌ% పౌర సంబంధాల శాఖ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మీద నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..

ఈ సమావేశంలో వరంగల్ మామునూరు విమానాశ్రయం, టెక్స్టైల్ పార్క్ భూగర్భ డ్రైనేజీ, భద్రకాళి గుడి అభివృద్ధి, నగర అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు...

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-....

మడికొండ టెక్స్టైల్ పార్క్ సభ్యులకు బ్యాంకు రుణాలు మంజూరు, సబ్సిడీ అలాగే కరెంట్ బిల్లుల సబ్సిడీ మరియు పైడిపల్లి శివారులో వికలాంగులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు త్వరితగతిన పనులు పూర్తి చేయించి వారికి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలన్నారు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడు అడిగినా కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు...

ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు కలెక్టర్లు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు...

## రోజంతా వర్షం..

కరీంనగర్ అర్బన్, జూలై 26 జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తూనే ఉంది. పట్టణ, గ్రామీణప్రాంతాల్లోని మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. ప్రజలు అవసరముంటేనే బయటకు వచ్చారు. రోడ్లపై రద్దీ తగ్గింది. పంటపొల్లాలో వర్షపునీరు చేరడంతో వ్యవసాయపనులు సాగలేదు. మోయతుమ్మెదవాగు, మానేరువాగులతోపాటో చిన్న చిన్న ఒర్రెలు నీటితో ప్రవహిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చి చేరుతున్నది. వాతావరణం చల్లబడింది. వర్షాలు కురుస్తుండటంతో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. వరదల్లో నష్టంజరుగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారిని నియమించింది. అత్యవసర పరిస్థితులకోసం జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే శిక్షణ పొందిన ఆపదమిత్రలను గ్రామీణప్రాంతాల్లో అప్రమత్తం చేసింది. జిల్లాలో శనివారం రోజు 18.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చొప్పదండి మండలంలో 26.1, అత్యల్పంగా సైదాపూర్‌లో 13.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రామడుగులో 24.6, గంగాధరలో 21.3, హుజురాబాద్‌లో 21.2 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది.



## మరణించిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**నమస్తే హైదరాబాద్** తొర్రురు పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో పాండవుల సోమయ్య ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి తదనంతరం .మడిపెద్ది శాంత ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఝాన్సి రెడ్డి వెంట. బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, బ్లాక్ మహిళ అధ్యక్షులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు, ఉన్నారు.



# ప్రతి రైతు పీఎండీఎస్ లను సాగు చేసుకోవాలి..

## జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం




**నమస్తే హైదరాబాద్ :** సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ కార్యాలయంలోప్రకృతి వ్యవసాయం 3 వ రోజు శిక్షణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సమావేశంలో
జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ మునిరత్నం ఎస్ పి ఎం యుమీరాబీ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి ఎడిశేషారెడ్డి
ఏవోలురవికుమార్ , గీత, జ్యోతి ,విజయ కుమార్ ఆయా మండలాల వి ఏ ఏ/ విహెచ్ ఏ లు ప్రకృతి వ్యవసాయం సైన్స్ బి హింద్ ఏపీ సీఎన్ఎఫ్ సార్వత్రిక సూత్రాలు ,4 చక్రాలు ,జీవామృతం, ఘనజీవామృతం,బీజామృతం ,గురించి తెలుసుకున్నారు. ప్రతి ఆర్.ఎస్.కె పరిధిలో ప్రతి ఒక్క రైతు పిఎండిఎస్ (నవధాన్యాలు) మోడల్స్ సాగు చేసుకోవాలని శిక్షణ పై అవగాహన కల్పించారు. ఏ గ్రేడ్ మోడల్స్ ను సాగు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వివి ఏ లు, ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల గ్రీవెన్స్ డే లో అధికారులపై ఫిర్యాదు చేస్తున్న మస్తాన్ రావు..

**నమస్తే హైదరాబాద్ : నరసరావుపేట.** ఎస్సీ ఎస్టీ ల గ్రీవెన్స్ డే లో అధికారులపై ఫిర్యాదు చేస్తున్న కొండవీటి మస్తాన్ రావు శనివారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు క్రోసూరు మండలం ఈ వో పీ ఆర్ డి శ్రీనివాసరావు ఆవుల వారి పాలెం సెక్రెటరీ రవికుమార్ పై ఫిర్యాదు చేస్తూ. నేను సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామానికి కొన్ని అభివృద్ధి పనులు చేసినాను వాటి తాలూకు బిల్లులు అప్పటి సెక్రటరీలు షేక్ గౌస్ మరియు మహమ్మద్ రసూల్ నాకు రావలసిన బిల్లులను సెక్రటరీ లు ఇద్దరు వాళ్ల బంధువులు అకౌంట్లోకి వేసుకొని నాకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. నేను గత రెండు సంవత్సరముల నుండి గుంటూరు జిల్లా పంచాయతీ అధికారి వద్దకు మరియు పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి వారికి కంప్లైంట్ చేస్తూ వస్తున్నాను. అయినాను నా సమస్య పరిష్కరించలేదు నాకు రావలసిన డబ్బులు ఇప్పించలేదు. నేను తేది 02/06/20 25 న నర్సాపేట లోని కలెక్టర్ కార్యాలయము నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినాను. నా ఫిర్యాదును రిజిస్టర్ చేసి %ూాచీణ% 20250602955 గ ఇచ్చి తేదీ 02/07/2025 లోపు పరిష్కారం చేస్తాం అన్నారు. నాకు తెలియకుండా నా సంతకం లేకుండా శ్రీనివాసరావు. పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ఇద్దరూ కలిసి నేను జిల్లా కలెక్టర్ గారికి ఇచ్చిన ఫిర్యాదును క్లోజ్ చేసినారు.



జిల్లా కలెక్టర్ ఆఫీస్ వారు కూడా నా సమస్య పరిష్కారం అయిందని వారు కూడా క్లోజ్ చేసినారు. విషయం తెలుసుకున్న నేను ఈరోజు మరల ఎస్సీ ఎస్టీల గ్రీవెన్స్ డే లో నాకు తెలియకుండా నా సమస్యను క్లోజ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే గారికి ఫిర్యాదు చేసినాను.

# ప్రకృతి శక్తితో 72 గంటల్లో ఆరోగ్య ఫలితాలు..



ఆగస్టు 1 నుంచి 4 వరకు జరిగే నాలుగు రోజుల ఈ శిక్షణలో ప్రకృతి శక్తుల ఆధారంగా ఆరోగ్యాన్ని సాధించే పద్ధతులు నేర్పనున్నారు. మందులు లేకుండానే శరీరంలోని సహజ శక్తులను చైతన్యం చేసి ఆరోగ్యాన్ని తిరిగి పొందే తత్వవిజ్ఞానాన్ని డా. బసవరాజ్ 15 ఏళ్లకు పైగా పరిశోధించి అభివృద్ధి చేశారు. ఇప్పటివరకు లక్ష మందికి పైగా రోగులకు చికిత్స చేసి మంచి ఫలితాలు సాధించడమే కాకుండా, దేశం అంతటా 5000 మందికి పైగా విద్యార్థులకు శిక్షణనిచ్చారు.
ఈ శిక్షణలో శరీర శక్తుల చైతన్యత, రంగుల సహాయంతో చికిత్స, శ్వాస నియమాలు, ఆహార నియమాలు వంటి అంశాలపై వివరంగా నేర్పించనున్నారు. మందులపై ఆధారపడకుండా ఆరోగ్యంగా జీవించే మార్గాన్ని ఈ శిక్షణ చూపిస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇతర హీలింగ్ థెరపీలకు అనుబంధంగా కూడా ఈ పద్ధతిని ఉపయోగించుకోవచ్చు.
వంశీ హెూలిస్టిక్ సెంటర్ అధినేత వంశీకృష్ణ మాట్లాడుతూ బసవ అక్యు అకాడమీ (బెంగళూరు ), వంశి హెూలిస్టిక్ (హైదరాబాద్ ), గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణలో ఆరోగ్యంపై శాస్త్రీయ అవగాహనకు ఆసక్తి ఉన్న సాధారణ వ్యక్తులు,థెరపిస్టులు, హీలర్లుహెూలిస్టిక్ హీలింగ్ ఫీల్డ్స్‌లో ఉన్నవారు,ఆరోగ్య మార్గదర్శిగా మారాలనుకునే యువత,ఇంటి ఆరోగ్య సేవకులుగా ఉండాలనుకునే గృహిణులుఈ శిక్షణను నేచుకోవచ్చు అన్నారు.ఈ కోర్సు కు స్పాట్ రిజిస్ట్రేషన్ లేదు.. ముందుగానే నమోదు చేయాలి. సీట్లు పరిమితంగా ఉన్నాయి అని తెలిపారు.దరఖాస్తు కోసం.. 95427 02549 / 78010 27649 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఉపాధి హామీ శ్రామికుల అకౌంట్లలోకి నగదు



**నమస్తే హైదరాబాద్ :** ఉపాధి హామీ శ్రామికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రూ.605 కోట్ల వేతన బకాయిలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తం మరో రెండు, మూడు రోజుల్లో జమకానుంది.గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్నవారికి కేంద్రం రూ.2,500 కోట్లకు పైగా వేతనాలు చెల్లించాల్సి ఉంది. గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు 2025 మే 28 తర్వాత కేంద్రం ఇప్పటి వరకూ వేతనాలు విడుదల చేయలేదు. ఈ క్రమంలోనే బకాయిలు చెల్లించాలంటూ కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు ఏపీ ప్రభుత్వం ఇటీవల లేఖ రాసింది. దీంతో రూ.605 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా మొత్తాన్ని దశలవారీగా విడుదల చేయనున్నారు.మరోవైపు ఉపాధి హామీ పథకంలో పనిచేసే వారి కోసం కేంద్ర ప్రభుత్వం కొత్త నియమ నిబంధనలు అమల్లోకి తెచ్చింది. ఉపాధి హామీ పథకంలోని కూలీలకు ఇకపై డబ్బులు రావాలంటే.. రోజూ రెండుసార్లు ఫోటో తీసి ఆన్‌లైన్‌లో పెట్టాల్సి ఉంటుంది. పని ప్రదేశంలో ఉదయం, సాయంత్రం కూలీలను రెండుసార్లు ఫోటో తీసి ఆన్‌లైన్‌లో ఉంచాల్సి ఉంటుంది. ఈ ఫోటోలను నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఉదయం 9 గంటలకు మొదటి ఫోటో.. సాయంత్రం 4 గంటలకు రెండో ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలని కేంద్రం సూచించింది.మరోవైపు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీల ఫోటోలు తీస్తారు. ఆ ఫోటోలను పంచాయతీ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీనిపై ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలను సరిగ్గా తీశారు, ఎన్ని ఫోటోలను సరిగా తీయలేదనేదీ సరిచూడాల్సి ఉంటుంది. ఇలా అన్ని గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20 శాతం వివరాలను మండలస్థాయి అధికారులు.. జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా భద్రపరచాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది.
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాల వాసుల కోసం ప్రవేశపెట్టారు. గ్రామీణ పేదల జీవనోపాధిని పెంచడంలో భాగంగా వారికి పని కల్పించేందుకు.. వ్యవసాయ పనులు లేనప్పుడు వారికి ఆదాయాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకంలో భాగంగా చెరువులు, కాలువలు, నీటి సంరక్షణ నిర్మాణాలు చేపడుతారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను నియంత్రించేందుకు ఈ పథకం తెచ్చారు.

# 8 మంది గర్భని స్త్రీలకు 6 రకాల పౌష్టిక ఆహారాన్ని అందజేసిన-సత్యన్నసేన కొక్కంటిక్రాస్



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ సత్యన్న సేన సభ్యుల అధ్వర్యంలో ఎనిమిది మంది గర్భిణీ స్త్రీల కు ఆరు రకాల పౌస్టిక ఆహారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యన్న సేన సభ్యులు మాట్లాడుతూకరోనా సమయంలో, తరువాత కూడా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ,దానికి కొనసాగింపుగా వీరికి ప్రతి నెలా అమృత పౌస్టిక ఆహారాన్ని డెలివరీ అయ్యేవరకు అందజేయడం జరుగుతుంది. ప్రతి నెలా మా ప్రాంతం మా నోటీస్ కు వచ్చిన) లో ఉన్న నిరుపేద గర్భవతులకు నెలలు నిండేవరకు సత్యన్న సేన ఆధ్వర్యంలో పౌస్టికాహారం అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటి ఈ నెలతో మూడు సంవత్సరాలు నుండి గర్భిణీ స్త్రీ లకు పౌష్టికహారం అందజేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం ఇంతటి గొప్పగా మూడు సంవత్సరాలు నుండి విజయంతగా ఈ కార్యక్రమం ముందరుండి నడిపిస్తున్న సత్యన్న సేన సభ్యులకు పేరు పేరున ధన్యవాదములు తెలియ జేశారు. ఇంతటి బ్రహుత్తరకార్యక్రమం నిర్వహించి, మాకు,మరియు మాకు పుట్టబోయే బిడ్డలకు మంచి పౌష్టికహారం అందిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, మరియు సత్యన్నసేన టీం సభ్యులకు, గర్భవతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమానికి స్ఫూర్తి ప్రధాత అయిన సత్యకుమార్ యాదవ్ (రాష్ట్ర వైద్య ఆరోగ్య ,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి)గారికి ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో సత్యన్న సేన టీం సభ్యులు, గర్భవతులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ను బలోపేతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ :** నల్లగొండ న్యావాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ లీగల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు.
శనివారం నల్గొండలోని రెవెన్యూ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు నాంపల్లి నరసింహ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.
కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొందిన న్యాయవాదులు పార్టీ కార్యకర్తలకు తప్పనిసరిగా న్యాయ సహాయం అందించాలని కోరారు. పదవి పూర్తయిన తర్వాత పార్టీని విస్మరించడం సరైన విధానం కాదన్నారు. అదేవిధంగా పార్టీలో పని చేసిన న్యాయవాదులకే పార్టీ పరంగా వచ్చే పదవులలో అవకాశం కల్పించాలని అన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అడ్వకేట్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ బిల్లు పాస్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది న్యాయవాదులంతా హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయవాదులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ అధికారంలో రావడంలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ఉందని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, వారి సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత పరంగా చేస్తున్న కార్యక్రమాలన్నింటికీ న్యాయవాదులంతా మద్దతుగా ఉన్నారని తెలిపారు. న్యాయ వాదుల రక్షణకు ప్రభుత్వం



అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి,పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, న్యాయవాది నాంపల్లి భాగ్య, ఏజీపీలు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, వీరయ్య, న్యాయవాదులు నామిరెడ్డి మోహన్ రెడ్డి, మెమీన్ రోషన్ జమీర్, ఉమా శంకర్, మేడ మోహన్ రెడ్డి, నఫీస్ ఫాతిమా, చక్రవర్తి ,పాశం నరేష్ రెడ్డి, మామిడి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి ,ఈ.దేవా, బిక్షపతి గౌడ్, రాజకుమార్, పొన్నం రవీందర్ ,రత్నారెడ్డి, లుక్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నమస్తే హైదరాబాద్ :**ఆజాద్ నగర్ లో గల గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా "మొక్కలు నాటే కార్యక్రమం'' నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పచ్చదనానికి, ప్రకృతికి ప్రేమను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ముందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి.సుశీలాబాయి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మనం నాటి ప్రతి మొక్క భవిష్యత్తు తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి,అని తెలియజేశారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామూహిక బాధ్యత, ప్రకృతి పరిరక్షణ పట్ల చైతన్యాన్ని కలిగించింది అని అన్నారు.

# ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ ని మంజూరు చేయాలి

**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లాలో ఆర్డిటి సంస్థ ను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్దవడుగూరు ఆర్డిటి సభ్యులు సేవ్ ఆర్డిటి సేవ్ అ నంతపురం జిల్లా అని ని నా దాలతో నిరసన చేపట్టారు ఈ కార్యక్రమంలో వ్యక్తులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ పేదవారి కోసం ఇల్లు కట్టిం చింది స్కూల్ పిల్లల కోసం పాఠశాల నిర్మించింది ఆర్డిటి సంస్థ కులం గాని మతం కా ని చూడలేదు పేదరికం ఎక్క డుంటే అక్కడ సేవలు చేసిం ది పేదల కోసం భూముల స దరు చేయించిది మరియు హాస్పిటల్ లో ఒక రోజుకి మూడు వేల మందికి సేవ లందిస్తుంది తొమ్మిది వేల కో ట్లు ఖర్చుపెట్టి పేద విద్యార్థు ల కోసం విద్యకు ఖర్చు చే స్తుంది ఇలాగ అనేక సౌకర్యా లను కల్పించి న ఆర్డీసీని సంస్థను రక్షించు కుంటాం అనంత జిల్లాను కాపాడు కుంటాం అని నినాదాలతో ప్రజ ల సంక్షే మం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు

# సినిమా



ఎన్నో సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది ఈ క్రేజీ నటి.. బీ గ్రేడ్ సినిమాలో నటించి విపరీతమైన పాపులారిటీ సొంతం చేసుకున్నారు ఆమె.. శృంగార తారగా దేశవ్యాప్తంగా క్రేజ్ సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. చాలా సినిమాల్లో నటించి ఆకట్టుకున్నారు ఆమె. తెలుగుతో పాటు తమిళ్ బాషల్లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది.. విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఆమె.. ఇప్పుడు సినిమాలకు దూరంగా ఉంటున్నారు. అయితే ఇప్పుడు ఆమె చాలా కష్టాలు అనుభవిస్తున్నారని తెలుస్తోంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఆమె ఎవరో కాదు బోల్డ్ సినిమాలతో పాపులర్ అయిన షకీల. మొన్నామధ్య ఆమె బిగ్ బాస్ షో లో పాల్గొన్నారు. నాగార్జున హోస్ట్ గా వ్యవహరిస్తున్న బిగ్ బాస్ సీజన్ 7లో షకీలా పాల్గొన్నారు. కొన్నివారాలకే ఆమె ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చారు. కాగా గతంలో షకీలా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. షకీలా ఇంతవరకు పెళ్లి చేసుకోలేదు. ఆమె తన జీవితంలో ఎన్నో ఎత్తు పల్లాలు చూశారు. ఆమె నటించిన సినిమాలు అప్పట్లో సెన్సేషన్ క్రియేట్ చేశాయి. హౌస్ ఫుల్ బోర్డ్స్ తో దూసుకుపోయేవి ఆమె సినిమాలు. విపారీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఏకైక శృంగార తారగా నిలిచారు. అయితే చాలా వివాదాల్లో కూడా ఆమె చిక్కుకున్నారు.తాను ఏడూ ఎనిమిది మందితో ప్రేమాయణం సాగించాను అని తెలిపింది షకీల. కానీ వారు తనను పెళ్లి చేసుకోవడానికి రెడీగా లేరని పైగా తన ఆస్థిని దోచేశారు అని గతంలో తెలిపింది. అలాగే ఆమె మాట్లాడుతూ.. నేను బీ గ్రేడ్ సినిమాలు చేసి సంపాదించిందంతా నా కుటుంబం కోసమే.. అప్పుడు నేను ఎవరికోసమైతే అంతగా కష్టపడ్డానో.. అంత సంపాదించానో వాళ్లు ఇప్పుడు నాతో లేరు. కేవలం డబ్బులు ఉంటేనే మనతో ఉంటారు. కానీ ఇప్పుడు నేను తినడానికి లేని పరిస్థితిలో లేను.. కానీ నాకంటూ ఎవ్వరూ లేరు అని అన్నారు షకీలా. అలాగే పెళ్లి గురించి మాట్లాడుతూ.. పెళ్లి అనేది మన చేతిలో ఉండదు అన్నారు. అలాగే నేను 23 ఏళ్లకే అన్ని చూసేశా.. చిన్న వయసులోనే బాగా సంపాదించా.. 5 కార్లు , కొన్ని ఇళ్లు కొన్నాను. అందరిలానే నాకు అనిపిస్తుంది.. నాకు కూడా ఒక ఫ్యామిలీ ఉండాలి.. పిల్లలు ఉండాలి. అమ్మ అని పిలిచే వాళ్లు ఉండాలి అని ఎమోషనల్ అయ్యారు షకీలా. అలాగే చాలా మందిని ప్రేమించాను కానీ వాళ్లు మోసం చేశారు. మా అమ్మ నాతో ఉండకూడదు అని కండీషన్ పెట్టారు. ఇక నేను ఇప్పుడు కొంతమంది ట్రాన్స్ జెండర్స్ ను దత్తత తీసుకున్నా అలా పెళ్లి కాకుండానే తల్లిని అయ్యాను వాళ్లకు పెళ్లిళ్లు చేస్తున్నా అని అన్నారు షకీల.





## మహిళల ఆరోగ్యానికి ఈ ఫ్రూట్ మస్ట్.. ఎందుకో తెలుసా..?

డ్రాగన్ ఫ్రూట్ కేవలం అట్రాక్టివ్‌గా కనిపించే పండు మాత్రమే కాదు.. దీనిలోని పోషకాల వల్ల ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి ఇది చాలా రకాలుగా మంచి చేస్తుంది. రోజూ ఈ పండును తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. ఇప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.

రక్తహీనత దూరం

మహిళలు నెలసరి సమయంలో రక్తం ఎక్కువగా పోగొట్టుకునే అవకాశం ఉండటం వల్ల.. ఐరన్ లోపం వచ్చే ఛాన్స్ ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఐరన్ నిండుగా ఉండటం వల్ల ఇది హీమోగ్లోబిన్ స్థాయిని పెంచడానికి సహాయపడుతుంది. దీని వల్ల శరీరానికి కావాల్సిన రక్తం బాగా తయారవుతుంది.

ఎముకలకు బలం

ఈ పండులో మెగ్నీషియం, కాల్షియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల బలం పెంచడంలో సహాయపడతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ వచ్చే ఎముకల బలహీనత సమస్యను ఆపడంలో ఇది ఉపయోగపడుతుంది.

జీర్ణక్రియకు దివ్యౌషధం

డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ చక్కగా జరుగుతుంది. మలబద్ధకం, కడుపు ఉబ్బరం లాంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల పేగుల పని సజావుగా సాగుతుంది.

రోగనిరోధక శక్తికి రక్ష

విటమిన్ %జ% బలంగా ఉండటం వల్ల డ్రాగన్ ఫ్రూట్ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వైరల్ ఫీవర్లు, జలుబు, దగ్గు లాంటి సీజనల్ వ్యాధులను దరిచేరకుండా కాపాడుతుంది.

మెరిసే చర్మం

ఈ పండులో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల చర్మానికి నష్టం కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను తొలగించగలవు. అలాగే విటమిన్ %జ% చర్మం మెరిసేలా చేసి మృదువుగా మారుస్తుంది. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపిస్తుంది.

బరువు తగ్గడానికి బెస్ట్ ఫ్రూట్

తక్కువ క్యాలరీలతో పాటు ఎక్కువ ఫైబర్‌ను కలిగి ఉండే డ్రాగన్ ఫ్రూట్.. బరువు తగ్గే ప్రయత్నాల్లో ఉన్నవారికి హెల్ప్ చేస్తుంది. దీన్ని తినడం వల్ల పొట్ట నిండిన ఫీలింగ్ ఎక్కువసేపు ఉండి ఎక్కువ తినడం తగ్గుతుంది.

గర్భిణీ స్త్రీలకు పర్ఫెక్ట్ ఫ్రూట్

డ్రాగన్ ఫ్రూట్‌లో ఫోలేట్ ఎక్కువగా ఉంటుంది. అందుకే గర్భిణీ స్త్రీలు దీన్ని తీసుకోవచ్చు. ఇది కడుపులో పెరుగుతున్న బిడ్డ నరాల అభివృద్ధికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అంతేకాకుండా గర్భధారణ సమయంలో వచ్చే రక్తహీనతను నివారించడంలో కూడా ఇది చాలా సహాయపడుతుంది.

డ్రాగన్ ఫ్రూట్ మహిళల ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా మెరుగుపరచగలదు. కాబట్టి మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ఈ పండును మీ రోజూవారీ ఆహారంలో తప్పకుండా చేర్చుకోండి.




## 30 రోజుల్లో మీ ఎముకలు బలంగా మారాలా..?

మానవ శరీరం కదలడానికి, సరిగ్గా పనిచేయడానికి ఎముక ఆరోగ్యం ముఖ్యం. ఎముకలు మంచి ఆరోగ్యంతో ఉన్నప్పుడు మాత్రమే మనం పరిగెత్తగలం, పనులు చేయగలం. ఎముకల బలానికి కాల్షియంతో పాటు విటమిన్ కె అవసరం. ఇది ఎముకల నిర్మాణానికి, బలానికి అవసరమైన ప్రోటీన్లను తయారు చేయడంలో సహాయపడుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం.. సగటు వ్యక్తికి రోజుకు 55 మైక్రోగ్రాముల విటమిన్ %ఖ% అవసరం. కానీ చాలా మంది దీనిని పట్టించుకోరు. అందువల్ల కేవలం 30 రోజుల్లోనే మీ ఎముకలు బలంగా మారాలనుకుంటున్నారా..? అయితే ఎముక బలం, ఆరోగ్యానికి అవసరమైన విటమిన్ %ఖ% అధికంగా ఉండే ఆహారాలని ఎక్కువగా తీసుకోవాలి. అవేంటో చూద్దాం..

మునగ ఆకులు:

మునగ ఆకులు రోజువారీ ఆహారంలో ముఖ్యమైనవి. ఈ 100 గ్రాముల ఆకులలో 600 మైక్రోగ్రాముల విటమిన్ కె ఉంటుంది. ఇది రోజువారీ అవసరానికి 10 రెట్లు ఎక్కువ. ఈ కారణంగా ఈ ఆకులను క్రమం తప్పకుండా తినడం వల్ల కాల్షియం శోషణ కూడా మెరుగుపడుతుంది. తద్వారా ఎముకల బలం పెరుగుతుంది.

మెంతులు:

100 గ్రాముల మెంతుల ఆకులలో దాదాపు 180 మైక్రోగ్రాముల విటమిన్ కె ఉంటుంది. రక్తంలో చక్కెరను తగ్గించడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడంలో కూడా మెంతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా రుతుక్రమం ఆగిపోయిన మహిళలకు ఇది బాగా ఉపయోగపడుతుంది.




## 2980 బంతులు వేసిన బుమ్రా.. క్లారిటీ ఇవ్వని గంభీర్.. 5టెస్ట్ ఆడతాడా ?

మాంచెస్టర్ టెస్ట్ ముగిసింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. ఇప్పుడు మరో ప్రశ్న తెరమీదకు వచ్చింది. అదే జస్‌ప్రీత్ బుమ్రా ఐదవ టెస్ట్ ఆడతాడా? లేదా ? జస్‌ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ పర్యటనలో కేవలం 3 టెస్టులు మాత్రమే ఆడతాడని గతంలో వార్తలు వచ్చాయి. బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్ట్ నుంచి అతనికి విశ్రాంతి ఇవ్వడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే, ఆ తర్వాత జట్టు అవసరాలను బట్టి లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో కూడా అతను ఆడాడు. టీమిండియాకు ఐదవ టెస్ట్ కూడా చాలా కీలకం కానుంది. అయితే, బుమ్రా ఈ మ్యాచ్‌లో ఆడకపోతే, అతను ఇంగ్లాండ్ పర్యటనలో 3 కాకుండా 4 టెస్టులు ఆడినట్లు అవుతుంది. ఈ కారణంగానే మాంచెస్టర్ టెస్ట్ తర్వాత బుమ్రా విశ్రాంతిపై ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశ్నలు ఎదురయ్యాయి.

గౌతమ్ గంభీర్ కూడా బుమ్రా విశ్రాంతిపై అడిగిన ప్రశ్నకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. ఓవల్ టెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి బుమ్రా తప్పుకుంటాడని స్పష్టం చేయలేదు. ఆ ప్రశ్నను గంభీర్ దాటేశాడు. మరి టీమిండియా హెడ్ కోచ్ తన స్టార్ పేసర్‌పై మాట్లాడుతూ.. బుమ్రా విశ్రాంతిపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. ఆ విషయంపై లీడ్స్ చేరుకున్న తర్వాతనే ఓ నిర్ణయానికి వస్తామన్నారు. అంటే, బుమ్రా ఐదవ టెస్ట్ ఆడతాడా లేదా అనే విషయంపై ప్రస్తుతానికి స్పష్టత లేదు.

అయితే, బుమ్రాకు ఎందుకు విశ్రాంతి కావాలి అనే ప్రశ్న కొందరిలో ఉంది. అతని వర్క్‌లోడ్ అంత ఎక్కువగా ఉందా? 2024 నుండి ఇప్పటివరకు చూస్తే, టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక ఓవర్లు వేసింది బుమ్రానే. అతను ఇప్పటివరకు టెస్ట్ క్రికెట్‌లో 496.4 ఓవర్లు వేశాడు. అంటే, 2980 బంతులు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత టెస్ట్ సిరీస్ గురించి మాట్లాడితే.. జస్‌ప్రీత్ బుమ్రా ఒక మ్యాచ్ ఆడకపోయినా, ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు అంటే 718 బంతులు వేశాడు. భారత బౌలర్లలో మొహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాల తర్వాత అత్యధిక ఓవర్లు వేసిన బౌలర్ రవీంద్ర జడేజా కాదు, బుమ్రానే (మూడో స్థానంలో).

టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా తర్వాత అత్యధిక ఓవర్లు వేసిన బౌలర్ మిచెల్ స్టార్క్. స్టార్క్, బుమ్రా మధ్య కనీసం 50కి పైగా ఓవర్ల తేడా ఉంది. కగిసో రబాడా ఈ విషయంలో మూడో స్థానంలో ఉన్నాడు. అతని కంటే బుమ్రా టెస్టులో 100 కంటే ఎక్కువ ఓవర్లు వేశాడు. ఇప్పుడు ఈ గణాంకాలను చూస్తే, విశ్రాంతి గురించి మాట్లాడటం తప్పు అనిపించదు. కానీ, అన్నింటికంటే ముఖ్యమైనది జట్టు, దేశం అవసరం. కాబట్టి, లీడ్స్‌లో జరగనున్న ఐదవ టెస్ట్‌లో భారత టీమ్ మేనేజ్‌మెంట్ బుమ్రా విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..